ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 20.11.2024 సమయం18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రభుత్వం సేకరించిన భూముల నష్టపరిహారాన్ని ప్రభుత్వం పెంచుతుందని ముఖ్యంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. రాజన్న సిరిసిల్లా జిల్లాలో ముఖ్యమంత్రి పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్నారు.
2. పార్లమెంట్ శీతాకాల సమావేశాలకు ముందు ప్రభుత్వం ఈనెల 24న అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించనుంది.
3. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రేపటి నుంచి రెండు రోజుల పాటు తెలంగాణలో పర్యటిస్తారు.
4. భారతదేశ సృజనాత్మక ఆర్థిక వ్యవస్థ 30 బిలియన్ డాలర్ల పరిశ్రమగా ఆవిర్భవించిందని కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ అన్నారు.

**CM:**

రాజన్న సిరిసిల్లా జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు, ఇందిరమ్మ గృహ పథకం కింద ఇళ్ల నిర్మాణానికి ముఖ్యంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు శంకుస్థాపన చేశారు. మిడ్ మానేర్ రిజర్వాయర్ కింద నిర్వాసితులైన 4 వేల 696 కుటుంబాలకు 235 కోట్ల రూపాయల వ్యయంతో ఇందిరమ్మ ఇళ్లు నిర్మించడానికి ఆయన భూమి పూజ చేశారు. 50 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టనున్న నూలు డిపో నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ముఖ్యమంత్రి 45 కోట్ల రూపాయలతో మూలవాగు వంతెన నుంచి దేవస్థానం వరకు చేపట్టనున్న పనులను ప్రారంభించారు. 166 కోట్ల రూపాయల వ్యయం కాగల వైద్య కళాశాల భవనానికి, హాస్టల్ బ్లాక్ కు, ఒక అన్నదాన సత్రం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కోనరావుపేట మండలంలో

ఉన్నత స్థాయి బ్రిడ్జి నిర్మాణం పనులను ప్రారంభించిన రేవంత్ రెడ్డి, రుద్రంగి మండలం జూనియర్ కళాశాల భవనంలో ఆధునిక, సాంకేతిక భవనానికి శంకుస్థాపన చేశారు. సిరిసిల్ల పట్టణంలో ఎస్పీ భవన నిర్మాణానికి, వేములవాడలో జిల్లా గ్రంథాయల భవనానికి, వర్కింగ్ మహిళల హాస్టల్ భవనానికి కూడా ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. ధర్మగుండంలో దేవాలయ అభివృద్ధి పనులకు రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు.

**PTC, RS**

**ADD CM:**

అనంతరం జిల్లాలో జరిగిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ ... పరిశ్రమల అభివృద్ధికి సేకరించిన భూములకు పారితోషికం పెంచాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. భూములు తీసుకున్న కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని అన్నారు. తన నియోజకవర్గంలో పరిశ్రమలు, ఉపాధి కల్పనకు భూమిని సేకరించడంలో ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ అడ్డంకులు సృష్టించే ప్రయత్నాలు చేస్తోందన్నారు.

**PTC, RS**

**MEETING:**

పార్లమెంట్ శీతాకాల సమావేశాలకు ముందు ప్రభుత్వం ఈనెల 24న అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించనుంది. ఈ సమావేశానికి రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షత వహించనున్నారు. ఈ సమావేశంలో లోకసభ, రాజ్యసభ సమావేశాల సమయంలో సజావుగా సాగేందుకు ప్రభుత్వం అన్ని రాజకీయ పార్టీల నుంచి మద్దతు కోరనుంది. శీతాకాల సమావేశాలు ఈనెల 25 నుంచి ప్రారంభమై డిసెంబర్ 20 వరకు కొనసాగనున్నాయి. అయితే, రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని నవంబర్ 26న పార్లమెంటు సమావేశాలు జరగవు.

**NSD**

**PRESIDENT:**

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రేపటి నుంచి రెండు రోజుల పాటు తెలంగాణలో పర్యటిస్తారు. రాష్ట్రపతి రేపు హైదరాబాద్‌లో జరిగే కోటి దీపోత్సవంలో పాల్గొంటారు. ఎల్లుండి హైదరాబాద్‌లోని శిల్పారామంలో జరిగే లోకమంథన్-2024లో రాష్ట్రపతి ప్రారంభోపన్యాసం చేస్తారు. అంతర్జాతీయ సదస్సు, సాంస్కృతిక ఉత్సవం "లోకమం థన్ 2024" నాల్గవ విడత కార్యక్రమం రేపు హైదరాబాద్‌లో ప్రారంభమవుతుంది. దేశంలో అతిపెద్ద వేడుక అయిన ఈ కార్యక్రమం భారతీయ సంస్కృతి "ఏకత్వా న్ని ప్రతిబింబిస్తుంది. శిల్పకళా వేదికలో ప్రధాన కార్యక్రమం జరుగుతుందని, పక్కనే ఉన్న శిల్పారామంలో హస్తకళల ప్రదర్శన, సాంస్కృతిక ఉత్సవాలు జరుగుతాయని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. రేపు మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు ఎగ్జిబిషన్, సాంస్కృతిక ఉత్సవాలను ప్రారంభించనున్నారు.

**DESK**

**లగచర్ల ఘటనపై కాంగ్రెస్ త్రిసభ్య కమిటీ**

రాష్ట్రంలో సంచలనంగా మారిన లగచర్ల గ్రామ ఘటనలో నిజానిజాలను తెలుసుకొని రాష్ట్ర ప్రభుత్వానికి నివేదికను అందజేస్తామని కాంగ్రెస్ త్రిసభ్య కమిటీ సభ్యులు పార్లమెంట్ సభ్యులు మల్లు రవి , ఎస్టీ కార్పొరేషన్ చైర్మన్ బెల్లయ్య నాయక్ , వ్యవసాయ శాఖ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి తెలిపారు. ఈరోజు వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో త్రీసభ్య కమిటీ ప్రతినిధులు జిల్లా కలెక్టర్, ఎస్పీ లతో సమావేశమయ్యారు. లగచర్లలో జరిగిన సంఘటన పై వివరాలు అడిగి తెలుసుకున్నారు . అనంతరం ఎంపీ మల్లు రవి మీడియాతో మాట్లాడుతూ. .. లగచర్ల గ్రామంలో చోటు చేసుకున్న సంఘటన దురదృష్టకరమని , దేశంలో ఎక్కడ జరగని విధంగా ఇక్కడ జరగడంపై కుట్ర కోణం ఉన్నట్లు అనుమానం వ్యక్తం చేశారు.

**స్ట్రింగర్, వికారాబాద్**

**జనగామ జిల్లా**

జనగామ జిల్లా పాలకుర్తి మండలం బొమ్మెర గ్రామంలో ఈ రోజు పోతన నివాస స్థలాన్ని రాష్ట్ర పర్యాటక, పురావస్తు శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు సందర్శించారు. మంత్రి వెంట జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ , ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న , పాలకుర్తి శాసనసభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి, ప్రజాప్రతినిధులు, తదితరులు ఆయన వెంట ఉన్నారు.

PTC

**HC-PATNAM:**

వికారాబాద్ జిల్లా లగచర్ల ఘటనలో మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డిని అరెస్టుచేసిన విధానం పై తెలంగాణ హైకోర్టు ఈరోజు తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. తన అరెస్టు, రిమాండ్ ను సవాల్ చేస్తూ మాజీ ఎమ్మెల్యే దాఖలు చేసిన రిమాండ్ రద్దు పిటిషన్ పై కోర్టు ఈరోజు విచారణ జరిపింది. నరేందర్ రెడ్డి కేబీఆర్ పార్కు వద్ద వాకింగ్‌కు వెళ్లినప్పుడు ఓ ఉగ్రవాదిలాగా ఎందుకు అరెస్టు చేయాల్సి వచ్చిందని ప్రశ్నించింది. అరెస్టు సమయంలో సుప్రీంకోర్టు నిబంధనలను పాటించలేదని కోర్టు గుర్తించింది. వాదనల అనంతరం కోర్టు తీర్పును రిజర్వు చేసింది.

**PN**

**సేవాదల్ మీటింగ్**

కాంగ్రెస్ పార్టీ లో అనుబంధ సంఘాలకు అత్యంత ప్రాధాన్యత ఉంటుందని టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. సేవాదల్ కాంగ్రెస్ పార్టీలో చాలా ముఖ్యమైన భూమిక పోషించిందిని కొనియాడారు. తెలంగాణ లో అనుబంధ సంఘాల చైర్మన్ లకు అందరికి ఆయా కార్పొరేషన్ చైర్మన్ ల పదవులు ఇచ్చి గౌరవించామని ఆయన తెలిపారు.సేవాదల్ కార్యకర్తలకు, నాయకులకు కాంగ్రెస్ గ్రామ స్థాయి, మండల స్థాయి కార్యకర్తలకు ఆయా స్థాయి లలో ప్రాధాన్యత ఇస్తున్నాట్లు తెలిపారు.

PN

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:

మత్తు పదార్థాల నివారణకై పటిష్టమైన చర్యలు తీసుకుంటామని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ రోహిత్ రాజు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోని పాఠశాలలు , కళాశాలలో మత్తు పదార్థాల నివారణపై పోలీసుల ఆధ్వర్యంలో అవగాహనా కార్యమాలు కూడా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. మత్తు పదార్థాల వినియోగం వలన వాటిల్లే నష్టాల గురించి ఈరోజు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో రోహిత్ రాజ్ మాట్లాడారు.

PTC

**ASHWINI:**

భారతదేశ సృజనాత్మక ఆర్థిక వ్యవస్థ 30 బిలియన్ డాలర్ల పరిశ్రమగా ఆవిర్భవించిందని , ఇది జిడిపికి దాదాపు 2.5 శాతాన్ని సమకూరుస్తోందని కేంద్ర సమాచార , ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ అన్నారు. కొత్త ఢిల్లీలో ఒక పత్రికా వ్యాసంలో మంత్రి ఈ విషయం పేర్కొన్నారు. ఎనిమిది శాతం మంది కార్మికులకు ఈ విధంగా జీవనోపాధిని కల్పిస్తోందని అశ్విని వైష్ణవ్ పేర్కొన్నారు. మూడు వేల కోట్ల రూపాయల కంటే ఎక్కువ విలువైన ప్రభావిశాల మార్కెటింగ్ రంగంగా ఇది ఉందని, రెండు లక్షలకు పైగా కంటెంట్ రచయితలు ఉన్నారని చెప్పారు . ఈ విజన్‌లో భాగంగా , ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ క్రియేటివ్ టెక్నాలజీ ఆవిష్కరణ , సృజనాత్మకతను పెంపొందించడానికి తమ ప్రభుత్వ నిబద్ధతతో ఉందని మంత్రి చెప్పారు.

NSD

**DCA:**

రాష్ట్ర మాదక ద్రవ్యాల నియంత్రణ సాధికార సంస్థ అనేక రకాల మాదక ద్రవ్యాలను పట్టుకుంది. రుమాటిజం, జ్వరాలు, మధుమేహం, ఇతర వ్యాధుల చికిత్స మందులుగా చెబుతూ తప్పుదారి పట్టించే లేబుళ్లతో ఈ మాదక ద్రవ్యాలు మందులుగా మార్కెట్లో చలమణి అవుతున్నాయి. 1954 ఔషధాలు, చిట్కాలు నియంత్రణ చట్టం కింద ఈ మందులను జప్తు

చేసినట్లు తెలంగాణ రాష్ట్ర ఔషధ నియంత్రణ సాధికార సంస్థ డైరెక్టర్ జనరల్ విబి కమలాసన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

**PN**

**రోడ్ భద్రత నియమాలు**

జనగామ  జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు భద్రతా నియామాలను పాటించేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులకు ఆదేశించారు.      ఈరోజు కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన రోడ్డు భద్రత జిల్లా స్థాయి సమావేశంలో  కలెక్టర్ మాట్లాడారు. టర్నింగ్ పాయింట్ల వద్ద       వాహన వేగాన్ని నియంత్రించే స్పీడ్ బ్రేకర్స్ ను ఏర్పాటు చేయాలన్నారు.

పిటిసి, జనగామ

**సూర్యాపేట జిల్లా కలెక్టర్**

కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని వెంటనే తూకం వేసి మిల్లులకు తరలించాలని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. కోదాడ మండలం తమ్మర        , ద్వారాకుంట గ్రామాలలో ఉన్నటు      వంటి పిఏసిఎస్ కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని ఆదేశించారు. ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా 60వేల టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసిందని తెలిపారు.

PTC, Suryapet

**ADVISORY:**

తెలంగాణ వ్యాప్తంగా రాత్రి ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పట్టాక వీస్తున్న చలిగాలులపై కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ  ఒక సూచన  జారీ చేసింది. చలిగాలుల పరిస్థితుల గురించి

తెలంగాణతో పాటు  16 ఇతర రాష్ట్రాలు , కేంద్ర పాలిత ప్రాంతాలకు   మంత్రిత్వ శాఖకు చెందిన వాతావరణ మార్పు, మానవ ఆరోగ్యంపై జాతీయ కార్యక్రమం ద్వారా సలహా జారీ అయింది.

**PN**

**ALL INDIA RADIO : HYDERABAD**
**REGIONAL NEWS BULLETIN 20th NOV, 2024**
**SDP:HR (Released at 16:19) PAGE NO: 01**

**CM:** Chief Minister Revanth Reddy laid foundation stone for various development programs and for houses under Indiramma housing scheme in the Rajanna Sircilla district today. He performed 'Bhoomi Puja' for construction of Indiramma houses for 4696 displaced families of Mid Manair Reservoir at a cost of 235 crore rupees. Besides laying foundation stone for the construction of Yarn Depot which is being taken up for 50 crore rupees, the Chief Minister also rolled out the road expansion works from Mula Vaagu Bridge to Devasthanam at the cost of 45 crore rupees. He also laid foundation stone for construction of a medical college and hostel block costing 166 crore rupees, and for construction of Annadana Satram. He launched works for the construction of a high-level bridge in Konaraopet mandal and also laid the foundation stone for drain works and for works for Advance Technology Center in Rudrangi Mandal Junior College building in Medipalli Mandal. Chief Minister also laid foundation stone for the office of Police Superintendent in Sircilla town, District Library building in Vemulawada and working women's hostel building being constructed at the cost of 4.80 crore rupees. Earlier, he performed special puja at Sri Rajarajeswara Swamy Temple in Vemulawada. During his visit, the Chief Minister laid foundation stone for temple development works at Dharmagundam, within temple premises. PTC/RS 19

**HC-PATNAM:** The Telangana High Court today raised serious concerns over the manner in which Kodangal former MLA Patnam Narender Reddy was arrested in connection with Lagacherla incident in Vikarabad. The court was hearing a quash petition filed by the former MLA challenging his arrest and remand. The High Court questioned the necessity of treating Narender Reddy like a terrorist and arresting him during a morning walk at KBR Park in Hyderabad. The court noted a failure to adhere to Supreme Court guidelines during the arrest. After hearing the arguments, the court reserved the judgement.PN 8

**MEETING:** The government will hold an all-party meeting on 24th of this month ahead of Winter Session of Parliament. The meeting will be presided over by Defence Minister Rajnath Singh. In the meeting, the government will seek support from all political parties to ensure smooth functioning of the Lok Sabha and the